08 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 188 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

TELANGANA RISING GLOBAL SUMMIT

COME, JOIN THE RISE!



08 . 12. 2025

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 188 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

TELANGANA RISING GLOBAL SUMMIT

రండి, వృద్ధిలో భాగం కండి!



YOUNG ENTREPRENEURS SUMMIT | YES 2025



Hon'ble Smt. **Sudha Reddy**

Founder of Sudha Reddy Foundation

SUDHA REDDY FOUNDATION

PUBLIC CHARITABLE TRUST

## Women Entrepreneurship Pavilion

A great opportunity to showcase your work, connect with investors, and inspire thousands at the Young Entrepreneurs Summit.

**Let's uplift and celebrate women-led enterprises shaping Telangana's future.**

## As part of YES 2025 Telangana Business Expo

We are offering **FREE** Stalls

**to eligible women-led businesses creating local employment and community impact.**

* T&C Apply

### Eligibility Criteria by Business Type

- Food Processing
- Social Entrepreneurship
- Natural wellness & preventive healthcare
- Sustainable rural livelihoods etc.

### Interested Women Entrepreneurs can apply by sharing:

- Name of Business
- GST Number
- Business Address
- Email ID
- Nature of Business
- MSME Certificate
- Contact Person Name & Number

## Scan here to register

https://app.jaifoundation.org/?typ=srf

**Note** Please submit your details using the QR code or the link provided.

**DECEMBER 2025**

**12 13 14**

Venue: Hitex, Hyderabad

www.yes2025.in

# తెలంగాణ దిశా దశను మార్చనున్న గ్లోబల్ సమ్మిట్

- ప్రపంచ ఉన్నత నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ
- గ్లోబల్ సమ్మి ట్ ఏర్పాట్లను పరిశీలించిన
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ తో తెలంగాణ రాష్ట్రం దిశ దిశ మారుతుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీర్ ఖాన్ పేట్ లో జరుగుతున్న సమ్మిట్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ ప్రపంచ స్థాయి సమ్మేళనంతో ప్రపంచ నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ చేరుతుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రెండేళ్ల పాలన, 2047 లక్ష్యంగా సాగుతున్న ప్రణాళికలు తదితరాలకు ఊతమిచ్చే విధంగా పెట్టుబడులు రానున్నాయని అన్నారు ఇప్పటికే దేశ విదేశాలకు చెందిన 150 మంది అత్యంత ప్రముఖులు ఈ సమ్మిట్ లో పాల్గొనబోతున్నారని చెప్పారు రెండు రోజులపాటు జరిగే ఈ సమ్మేళనం కోసం విశేష రీతిలో ఏర్పాట్లు జరిగాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు








# కలిసి కట్టుగా పని చేస్తే.. తెలంగాణలో వచ్చే అధికారం బిజెపిదే

- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారి అధ్యక్షతన, కాంగ్రెస్ రెండేళ్ల ప్రజావంచన పాలనను ఖండిస్తూ నిర్వహించిన మహాధర్నాలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రెండేళ్ల పాలనలో ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రతి వర్గాన్నీ నిరాశలోకి నెట్టిందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన 317 జీవో రద్దు హామీ నిలబెట్టుకోలేదని, డీఏ బకాయిలను విడుదల చేయకుండా ఉద్యోగులను మోసం చేసిందని, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సైతం నిలిపివేయడం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా పాలసీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలలో మౌలిక వసతుల కొరత విద్యా రంగాన్ని దెబ్బతీస్తోందని పేర్కొన్నారు. ఆసరా నాలుగు వేలు, తులం బంగారం, ప్రతి మహిళకు 2500 రూపాయలు, ప్రతి విద్యార్థినికి స్కూటీ, ఇలా ఏ హామీని నెరవేర్చకుండా ప్రజలను దారితప్పించిందని ధ్వజమెత్తారు. రైతులకు 15,000 రూపాయలు ఇస్తామన్న హామీ కూడా నెరవేర్చకపోవడంతో రైతులు అప్పులబారిన పడ్డారని విచారం వ్యక్తం చేశారు. హైడ్రా హిల్ట్ పేర్లతో అవినీతికి కొత్త దారులు తీసుకొస్తోందని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన 42% రిజర్వేషన్ల హామీని గాలిలో కలిపేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ప్రతి బీజేపీ కార్యకర్త క్షేత్రస్థాయిలో పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోందని, తెలంగాణలో కూడా కలిసి కట్టుగా పోరాటం



చేస్తే బీజేపీనే ప్రజలు ప్రత్యామ్నాయంగా ఎన్నుకుంటారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ఆసియా, బౌద్ధ దేశాల రాయబారులతో సమావేశమైన తెలంగాణ పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
హైదరాబాద్ ట్రైడెంట్ హోటల్‌లో ఆదివారం ఆసియా, బౌద్ధ దేశాలు, ఇతర విదేశీ రాయబారులు, హైకమిషనర్లతో తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమావేశమయ్యారు. తెలంగాణ బౌద్ధ వారసత్వం, అంతర్జాతీయ పర్యాటక – సాంస్కృతిక భాగస్వామ్యాలపై చర్చించారు. దక్షిణ భారతదేశంలో మహాయాన బౌద్ధానికి తెలంగాణ ప్రధాన కేంద్రంగా ఉందని, గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో బౌద్ధం పరిఢవిల్లిందని తెలంగాణకు ఉన్న చారిత్రక నేపథ్యాన్ని మంత్రి వివరించారు. నాగార్జునకొండ, ఫణిగిరి, ధూలికట్ట, నెలకొండపల్లి, కోటిలింగాల వంటి బౌద్ధ కేంద్రాల ప్రాముఖ్యతను రాయబారులకు వివరించారు. నాగార్జునసాగర్‌లో నిర్మాణం జరుగుతున్న బుద్ధవనం బౌద్ధ హెరిటేజ్ థీమ్ పార్క్ ను ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక – పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలియజేశారు. బుద్ధుడి జీవిత చరిత్ర, బోధనలు తదితర సమస్త సమాచారంతో కూడిన బుద్ధవనం ప్రపంచ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా భాసిల్లుతుందని అన్నారు. సర్వజన సంక్షేమం, ప్రేమ, శాంతి, సహజీవనంలతో కూడిన ప్రగతి దిశగా గౌతమ బుద్ధుడి మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని చెప్పారు. భవిష్యత్ తరాలకు బౌద్ధ ధర్మాన్ని పరిచయం చేసే చేసే జీవశిల్పంగా నిలిచిపోతుంది. రాష్ట్రంలోని బౌద్ధ వారసత్వ కేంద్రాలను పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వ చేస్తున్న కృషిని వారు అభినందిస్తూ, భవిష్యత్‌లో సాంస్కృతిక, పర్యాటక, పెట్టుబడి రంగాలలో సహకారానికి ఆసక్తిని వ్యక్తం చేశారు. రాబోయే 'తెలంగాణ రైజింగ్ – 2047 గ్లోబల్ సమ్మిట్' (డిసెంబర్ 8 – 9, భారత్ ఫ్యూచర్ సిటీ)లో పాల్గొనాలని మంత్రి రాయబారులను ఆహ్వానించారు.




ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులు

1. హెచ్.ఇ. శ్రీ ముజాఫర్ షా బిన్ ముస్తఫా, హైకమిషనర్ – మలేషియా శ్రీమతి నజ్వా బింటి జైనాల్
2. హెచ్.ఇ. డా. శంకర్ ప్రసాద్ శర్మ, రాయబారి – నేపాల్ శ్రీమతి కల్పనా శర్మ
3. హెచ్.ఇ. మేజర్ జనరల్ వెట్సాప్ నామ్‌గయెల్, రాయబారి – భూటాన్ శ్రీమతి డా జామ్
4. హెచ్.ఇ. శ్రీమతి ఛవనార్ట్ థాంగ్‌సుంఫంట్, రాయబారి – థాయ్‌లాండ్ శ్రీమతి రూచీ సింగ్, కార్యదర్శి
5. హెచ్.ఇ. శ్రీమతి మహిషిని కొలోన్, హైకమిషనర్ – శ్రీలంక
6. హెచ్.ఇ. శ్రీమతి హారిసోవా అకూష్, హైకమిషనర్ – సెషెల్స్
7. శ్రీ క్లిమెంటే కమేం, రాయబారి – అంగోలా
8. శ్రీ ఎరిక్ జాన్ ఎం. జిన్సూ, రాయబారి – బెనిన్
9. శ్రీ ఎడ్ జాగర్, మినిస్టర్ (కమర్షియల్), హైకమిషన్ – కెనడా
10. శ్రీమతి లినా సోవాని, హైకమిషన్ – కెనడా
11. శ్రీ ఇయాన్ మార్టినస్, ఇన్వెస్ట్‌మెంట్ & ట్రేడ్ కమిషనర్ – వెస్ట్రన్ ఆస్ట్రేలియా శ్రీ కుహన్ మధన్
12. శ్రీ ఎ. అజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి (రాష్ట్రాలు) – భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
13. శ్రీ గణేశనాథన్ గియతిశ్వరన్, డిప్యూటీ హైకమిషనర్ – శ్రీలంక
14. శ్రీ ఎడ్గర్ పాంగ్, కాన్సుల్ జనరల్ – సింగపూర్
15. శ్రీ వాలెరి ఖోజ్‌దాయేవ్, కాన్సుల్ జనరల్ – రష్యా
16. శ్రీ కె. సరవణ కుమార్, కాన్సుల్ జనరల్ – మలేషియా

## ఏకగ్రీవంగా ఎన్నికయిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను సన్మానించిన మంత్రి సీతక్క





**ములుగు వెలుతురు డిసెంబర్ 07:**
ములుగు మండలం రాయినిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఈసం సునీత,పెగడపెల్లి గ్రామానికి చెందిన గొల్ల చిన్న కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మండల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ కరసేవకులు బండి సంజయ్, గుజ్జ శ్రీనివాస్ లను సన్మానించిన గుగ్గిల్లపు రమేష్...



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 07:**
శౌర్య దినోత్సవం సందర్భంగా నాటి కరీంనగర్ కర సేవకులు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లను కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరసేవ సన్మాన గ్రహీతలు నాటి రోజులను గుర్తు చేసుకుని మాట్లాడారు. 06/12/1992న చోటుచేసుకున్న చారిత్రాత్మక ఉద్యమ సంఘటనలో కరీంనగర్‌కు చెందిన నాయకులు కొంతమంది కరసేవకులు ఉద్రిక్త పరిస్థితుల మధ్య భద్రతా వలయాలను దాటి బాబరి నిర్మాణం వద్దకు చేరిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఆ కాలంలో జరిగిన ఘటనలు దేశ రాజకీయ–సామాజిక పరిణామాలపై మహత్తర ప్రభావం చూపాయని , , అప్పటి ఉద్యమంలో పాలుపంచుకున్న వేలాది కరసేవకుల పాత్ర త్యాగాలు మరువలేనిమన్నారు.ఎంతోమంది త్యాగమే ఈరోజు అయోధ్యలో నిలిచిన భవ్య శ్రీ రామ ఆలయ నిర్మాణానికి పునాది అయిందన్నారు.ద



శ్రీ వి హనుమంత రావు మాజీ రాజ్య సభ సభ్యులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు

**యాదగిరిగుట్ట వెలుతురు డిసెంబర్ 07:**

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

- కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ డిసెంబర్ 07 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు. ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

08 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 188 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## సిడబ్ల్యుసి తీర్మానంలో సైతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:** బీసీలను మోసం చేసే విధంగా సిడబ్ల్యుసి లో సైతం కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని చెప్పుకుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల

# నిన్నటి వరకు ఒక లెక్క...
# నేటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న సీఎం
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్య






**హైదరాబాద్, డిసెంబర్ 7 వెలుతురు:** సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. "జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు
# సర్వం సిద్ధం

- అత్యంత ప్రతిష్ఠాత్మక నిర్వహణకు పూర్తిఅయిన ఏర్పాట్లు
- భారీగా పెట్టుబడులకు ఆహ్వానం, ప్రభుత్వ సహకారంపై చర్చ
- హాజరుకానున్న 44కు పైగా దేశాల ప్రతినిధులు
- నేటి మధ్నాహ్నం సదస్సును ప్రారంభించనున్న గవర్నర్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:** తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుతంగా ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తి

# సీఎం రేవంత్ రెడ్డికి అవినీతి, కుంభకోణాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల మీద లేదు.

**హిల్ట్ కుంభకోణం రుజువు చేయకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా, రాజకీయ సన్యాసం తీసుకుంటా: ఏలేటి.**

**హిల్ట్ పై పార్టీ ఆదేశిస్తే ఆమరణ దీక్ష చేస్తా: ఏలేటి.**

**కాంగ్రెస్ రెండేళ్ల పాలన పై, ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో బీజేపీ నిర్వహించిన మహా ధర్నాలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారి అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ మహా ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో కలిసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లంకే బిందెల వేటలో ఉన్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో R ట్యాక్స్, RR ట్యాక్స్, B ట్యాక్స్, U ట్యాక్స్ పేరిట

## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి మరో ముందడుగు...
# రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా మెకనైజ్డ్ ఆధునిక కిచెన్ ఆవిష్కరణ

- షేక్ పేట గురుకుల పాఠశాలలో మోడల్ కిచెన్ ను ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- ఫుడ్ పాయిజన్ కు చెక్
- జీవితంలో ఎలా స్థిరపడాలన్నది మన చదివే నిర్దేశిస్తుంది.
- విద్యా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:** షేక్‌పేట్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ COE లో రాష్ట్రంలోనే మొదటి పొగరహిత మోడల్ మెకనైజ్డ్ కిచెన్ ను ఎస్సీ , ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , స్థానిక జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో కలిసి. ఆదివారం. ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. షేక్‌పేట్. TGSWREIS COE .. నూతనంగా ప్రవేశ పెట్టిన మోడల్ కిచెన్ రాష్ట్ర సంక్షేమ రంగంలో కొత్త ప్రమాణాలను ప్రవేశపెట్టి ఒక నూతన అడుగు వేస్తోందనీ మంత్రి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యను అలాగే సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆయన విమర్శించారు. గురుకుల COE విద్యార్థులు ఐఏఎస్ , ఐపీఎస్ లుగా ఇంజనీర్లుగా , డాక్టర్లుగా ఉన్నత హోదాలో స్థిరపడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న డైట్ మేస్చార్జిలను తాను మంత్రి పదవి చేపట్టిందాడే ముఖ్య మంత్రి

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే...
## అందులో మాత్రం మార్పేమీ లేదు

**ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనన్న కిషన్ రెడ్డి**

**హామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్**

**నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీత**

**కేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శ**



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకుంటున్నాం
- సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం
- రెండేళ్ల పాలనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 07 వెలుతురు:** గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ఏవర్గాన్ని విస్మరించకుండా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. రెండేళ్ల పాలనకు ప్రజా ఆమోదం సంపూర్ణంగా ఉందని కంటోన్మెంట్ , జూబ్లీహిల్స్ ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఆదివారం నాడు తనను కలిసిన విలేకరులతో రెండేళ్ల పాలనపై ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెడుతున్నాం, రెండేళ్ల కాలం మరీ తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం. ధనిక రాష్ట్రాన్ని తమ స్వార్థపూరిత నిర్ణయాలతో పదేళ్లలో దివాలా తీయించి ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండేళ్లలోనే సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. రెండేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన నాడు ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్ది దేశానికే ఆదర్శంగా ప్రజారాజక పాలన సాగిస్తున్నాం ఎక్కడలేని ఎవరూ ఊహించని అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి వాటిని దిగ్విజయంగా అమలు చేస్తున్నాం. సన్నబియ్యం ఇందిర ఇండ్లు దేశానికి దిక్సూచిగా నిలిచాయి . ఏ రంగాన్ని విస్మరించకుండా ఏ ఒక్క వర్గం నిరాధారణకు గురికాకుండా

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

- ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష
- డిసెంబర్ 13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్
- ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష
- మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత.. అభిమానులకు ప్రత్యేక సూచనలు
- 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీని నియమించే అవకాశం



**హైదరాబాద్, డిసెంబర్ 7 వెలుతురు:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష

# సిడబ్ల్యుసి తీర్మానంలో సైతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ హైదరాబాదులో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని మాట్లాడారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సమావేశాల్లో చాలా గొప్పగా మాట్లాడారని తనను ఒక బీసీ బిడ్డగా భావించాలని ప్రతి సమావేశంలో పేర్కొన్నారని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ ప్రజలు, తెలంగాణ రాష్ట్రం ప్రజలు కాంగ్రెస్ బీసీలను ఏ విధంగా మోసం చేస్తోందో గమనించాలని అన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామాలకు వెళ్తున్న కాంగ్రెస్ నేతలను ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కుట్రను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అవినీతి, కుంభకోణాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల మీద లేదు.

కుంభకోణాలకు పాల్పడ్డారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇలా ఇచ్చిన హామీలన్నీ అటకెక్కించారని మండిపడ్డారు. ఎక్కడపడితే అక్కడ అవినీతిలో కూరుకుపోయిన ఈ ప్రభుత్వం. మొన్నటికి మొన్న చీకటి G.O నెంబర్ 27 తో 9292 ఎకరాల భూమిని కేవలం SRO వాల్యూ లో 30 శాతానికే కట్టబెట్టి 6.30లక్షల కోట్ల కుంభకోణం చేసే యోచనలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. కాలుష్యం పేరుతో హిల్ట్ పాలసీ తెచ్చారని చెప్పి, ప్రజలను పక్కా దోవ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హిల్ట్ పాలసీ G.O తెచ్చే ముందు అక్కడ ఎన్విరాన్మెంటల్ స్టడీ ఏమైనా జరిగిందా అని ప్రశ్నించారు. మరి అక్కడి నుండి తరలిపోయే పరిశ్రమలకు ఎక్కడ స్థలాలు కేటాయిస్తారో చెప్పలేదని అన్నారు. ఇండస్ట్రీలో ఎన్ని గ్రీన్ జోన్ లో ఉన్నాయో, ఎన్ని ఆరెంజ్ జోన్ లో ఉన్నాయో, ఎన్ని రెడ్ జోన్ లో ఉన్నాయో చెప్పాలన్నారు.మొన్నటికి మొన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాజేయాలనీ చూసారని మండిపడ్డారు. ఈ ఉద్యమానికి మద్దతు తెలిపితే తనను అరెస్ట్ చేసి హైదరాబాద్ లోని గల్లీలో తిప్పారని, కేంద్రం జోక్యం తో ఈ భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని తెలిపారు.ఈ ఉద్యమాన్ని రాష్ట్ర అధ్యక్షులు ప్రతీ జిల్లాకు విస్తరింప జేయాలని అందుకు అందరి మద్దతు ఉంటుందని తెలిపారు. హిల్ట్ పాలసీ ను సాక్ష్యాలతో రుజువు చేయకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. పార్టీ ఆదేశిస్తే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడబోనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి రావణాసుర రెడ్డి లా మారి రాష్ట్రంలో ఎక్కడికక్కడ కుంభకోణాలు, అవినీతికి పాల్పడుతున్నారన్నారు.

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు

**హైదరాబాద్, డిసెంబర్ 7 వెలుతురు:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు. నిరుద్యోగ భృతి రూ.4 వేలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

అభివృద్ధి సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రగతి రథం పరుగులు తీస్తోంది. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం. వీటిలో నాలుగు గ్యారంటీలను అమలు చేశాం. మిగిలిన రెండు గ్యారంటీలలో కొన్నింటిని పాక్షికంగా అమలు చేశాం. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ రెండు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదు. అయినా వాటిని ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తాం. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశాం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాం. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అదే విధంగా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్దేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు పూర్తి సంతృప్తి ఉందన్న విషయం ఇప్పటివరకు జరిగిన ఉప ఎన్నికలే రుజువు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో తొలిసారి జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయమే దీనికి నిదర్శనం. ఈ ఎన్నికలను రిఫరెండమ్ అని ప్రతిపక్ష బిఆర్ఎస్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసుకుంటే మా ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డి గారి పాలనకు ఎన్ని మార్కులు ఇవ్వవచ్చో అందరికీ అర్థమవుతుంది. రాష్ట్రంలో ఈ రెండేళ్లలో రెవెన్యూ, హౌసింగ్, సర్వే తదితర విభాగాలలో విప్లవాత్మక మార్పుల తీసుకువచ్చాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భూ సమస్యలను వీలైనంతవరకు తగ్గించడం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తమ ప్రభుత్వం ముందున్న ప్రథమ లక్ష్యమన్నారు. ఇప్పటికే ఈ లక్ష్యదిశగా తాము చేపట్టిన చర్యలు విజయవంతంగా అమలు అవుతున్నాయన్నారు.

## నిన్నటి వరకు ఒక లెక్క... నేటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. "గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, చ%uవశ్రీఖఅస్త్రుఖఅఖ=ఉంఅఅస్త్ర% ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... 'TELANGANA RISING'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధం

చేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. విశ్వవ్యాప్తంగా పేరెన్నికగల కంపెనీల నుంచి యాజమాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలివస్తున్నారు. నేటి మధ్నాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా సమ్మిట్ ను ప్రారంభిస్తారు. సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ అతిథులు ప్రారంభవేడుకకు హాజరవుతున్నారు. సమ్మిట్ లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా–టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్–షా, తదితరులు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వంవైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఆహుతులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. వచ్చిన అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్ధంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీ తో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, 3%ణ% ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్ లో ఎల్ఈడీ స్క్రీన్స్ తో ఈ విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గు డొల్లు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్య బృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరికీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటలతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. ఇక అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో పాటు, పోచంపల్లి ఇక్కత్ శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్ లో పొందుపరుస్తారు. అలాగే తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్ ను కూడా అతిథులకు అందించనున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి మరో ముందడుగు...
# రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా మెకనైజ్డ్ ఆధునిక కిచెన్ ఆవిష్కరణ

ప్రత్యేక చర్య తీసుకొని పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇకనుండి గురుకుల సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి అన్ని రకాల బిల్లు లను గ్రీన్ చానల్స్ లో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మన జీవితంలో అత్యంత ప్రాధాన్యతాంశము కేవలం చదువు ఒక్కటేనని ఆయన గుర్తు చేశారు. జీవితంలో తమ ఇలా స్థిరపడాలన్నది మనం చదువుకునే చదువుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. మంచిగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకొని మంచిగా స్థిరపడే అవకాశం ఉందని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్లో ఐఏఎస్ లు అలగే ప్రజలకు మంచి సేవ అందించాలంటే ప్రజా నాయకులు కూడా చదువు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అందుకోసమే తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వసతి గృహాల్లో చేర్పిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల యొక్క ఆశలను ఆశయాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఎన్ని ఇబ్బందులు ఉన్నా కానీ వాటిని అధిగమిస్తూ గొప్ప స్థాయిలో స్థిరపడాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు హితబోధ చేశారు. విద్యార్థులు భవిష్యత్తు దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలిగిన వాటి పరిష్కారం కోసం నిధుల విషయంలో మంజూరు చేసేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నేరుగా సంక్షేమానికి 60 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కేటాయించినందుకు రేవంత్ రెడ్డి గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మోడ్రన్ కిచెన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఇదో ఒక కీలకమైన సంస్కరణ అని మంత్రి గుర్తు చేశారు. ఈ ఆధునిక కిచెన్ ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం సమయానికి అందించేందుకు పూర్తి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. Soham Impex Pvt. Ltd. మరియు ఆక్సీఫ్యూయల్ రిటైఫ్లో టెక్నాలజీస్, హైదరాబాద్ కు చెందిన ఈ కంపెనీ ద్వారా అత్యాధునిక వంట సాంకేతికతను అందించేందుకు ముందుకు వచ్చిందన్నారు. వంట ప్రక్రియ మొత్తం పొగరహితం కావడంతో కార్మికులకు ఆరోగ్య సమస్యలు తగ్గి సురక్షిత పని వాతావరణం ఏర్పడుతోందన్నారు. అధిక సంఖ్యలో ఉన్న విద్యార్థులకు వంటను అతి తక్కువ సమయంలో, ఆటోమేటెడ్ విధానంలో జరగడంతో మానవ తప్పిదాలు గణనీయంగా తగ్గనున్నాయనీ తెలిపారు. ఈ మోడ్రన్ కిచెన్ వల్ల పరిశుభ్రత ప్రమాణాలు పెరగడంతో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. ఆహారము లేదా వంటను వంటడంలో నీటి శుద్ధినీ, వెజిటబుల్ సానిటైజేషన్, ఉష్ణోగ్రత నియంత్రణ వంటి ప్రక్రియలు ఆటోమేటెడ్ కావడం వల్ల ఆహార భద్రత కు అవకాశం వుంటుందన్నారు. ఈ కిచెన్ కు సంబంధించి మానిటరింగ్ సిస్టమ్ అమలు చేయడం వల్ల నాణ్యతతో మంచి క్వాలిటీ ఫుడ్ ను అందించేందుకు అలాగే పర్యవేక్షణ కూడా ఎంతో మెరుగు పడుతుందన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు ఇచ్చే భోజనంలోని హైజీన్, పోషక విలువలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక మెను రివ్యూ కమిటీలు పనిచేస్తున్నాయనీ తెలిపారు. హాస్టల్లో ఆహారం వండే క్రమంలో శుభ్రత లేని కారణంగా వచ్చే సమస్యలు పూర్తిగా తగ్గేలా ఆధునిక సాంకేతికతతో ఏర్పాట్లు చేపట్టామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం , విద్య అన్న లక్ష్యంతో సంక్షేమ శాఖ ముందుకు సాగుతోందన్నారు. హాస్టళ్లలో వంట సమయంలో వచ్చే వేడి, పొగ, కాలుష్య సమస్యలు పూర్తిగా తొలగి కార్మికుల ఆరోగ్య రక్షణకు ఇది పెద్ద ముందడుగు వేస్తుందనీ అభిప్రాయపడ్డారు. షేక్‌పేట్ గురుకుల పాఠశాలలలో మోడల్ మోడల్ కిచెన్ ను రాష్ట్రవ్యాప్తంగా మిగతా SC, ST, గురుకులాల్లో దశల వారీగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో భోజన వసతులు... వంటగది మౌలిక సదుపాయాలను ఆధునికీక రించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ మంత్రి తెలిపారు. ఆహార పదార్థాల కొనుగోలు మరియు నిల్వల్లో పారదర్శకత కోసం డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేస్తున్నామన్నారు. ఆటోమేటెడ్ కుకింగ్ సిస్టమ్ కారణంగా అనుకున్న టైమ్ కు టిఫిన్, లంచ్, డిన్నర్ అందించే అవకాశం వుంటుందన్నారు. పరిశుభ్ర వాతావరణం, కాలుష్యరహిత వంటశాలలు విద్యార్థుల ఆరోగ్య రక్షణకు కీలకం అవుతాయనీ చెప్పారు. ఈ ఆధునిక కిచెన్ స్థాపనతో తెలంగాణ రాష్ట్ర హాస్టళ్లు దేశంలోనే సంక్షేమ మోడల్‌గా నిలిచే దిశగా ముందుకు సాగుతున్నాయనీ అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం విద్యతో పాటు ఆరోగ్యాన్ని కూడ సమాన ప్రాధాన్యంగా భావిస్తున్న ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్.. మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అధికారికంగా మొట్టమొదటిసారిగా తన నియోజకవర్గంలోనే సంక్షేమ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ గారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని నవీన్ యాదవ్ అన్నారు. విద్య వల్ల మన జీవితంలో ఒక మంచి మార్పుకు దోహద పడుతుందన్నారు.. విద్య అనేది ఒక బలవంతమైన ఆయుధమని అభివర్ణించారు. మీపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చి వారికి అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లకు ఎన్ని నిధులు అయినా ఖర్చు చెందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి తండ్రి శ్రీశైలం యాదవ్.. షేక్ పేట స్కూల్ కు కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ ను తాను సొంతంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంకా విద్యార్థులకు ఎలాంటి. సమస్యలు ఉన్న స్పోర్ట్స్ పరంగా తన సహకారం వుంటుందన్నారు. శ్రీశైలం యాదవ్ విద్యార్థులకు 1000 పెన్నులు బిస్కెట్స్ పాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో TGSWREIS కార్యదర్శి కృష్ణ ఆదిత్య, జిల్లా అదనపు కలెక్టర్ ఖాదీ రావన్ పలని , జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్ , స్టేట్ ఆఫీసర్ నిర్మల, మల్టీ జోన్ ఆఫీసర్ రజిని , జోనల్ ఆఫీసర్ లక్ష్మాంజలి, TGSWREIS COE షేక్ పేట ప్రిన్సిపల్ బాలస్వామి , సోహం ఇంపెక్స్ కంపెనీ అధినేత ప్రకాష్ , ఆక్సిఫియల్ రెటీఫ్లో టెక్నాలజీస్ కంపెనీ అధినేత భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...


నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.ఐఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# సివిల్ సప్లై కమిషనర్ తీరుపై విమర్శలు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**

సివిల్ సప్లై ( తెలంగాణ పౌర సరఫరాల శాఖ ) తీరుపై విమర్శలు వెల్లువెతుతున్నాయి.నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండే శాఖ నూతన కమిషనర్ తీరుపై ప్రజల్లో అప్పుడే అసహనం మొదలైంది.రాష్ట్ర వ్యాపంగా రైతులు , ప్రజలతో ఎదో రకమైన అవసరాలు డిపార్ట్మెంట్ ఉండే ఉంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆయా పనులు , సమస్యల నిమిత్తం ఎర్రమంజిల్ కార్యాలయానికి జనం వస్తుంటారు. గతంలో సివిల్ సప్లై కమిషనర్లు గా సీనియర్ ఐపీఎస్ అధికారులైన సివి.ఆనంద్ , చౌహాన్ లు పనిచేసారు. వారి స్థానంలో సైబరాబాద్ సీపీ గా పనిచేసిన మరో సీనియర్ ఆఫీసర్ స్టీఫెన్ రవీంద్ర ను నియమిస్తూ ప్రభుతం నిర్ణయం తీసుకుంది. ఆయనను సైబరాబాద్ నుండి బదిలీ చేయడమో లేక ఇతర కారణం ఏంటో తెలియదు గాని సివిల్ సప్లై



డిపార్ట్మెంట్ కు వచ్చినప్పటినుండి ఎవరిని కలవడం లేదట. ఎవరైనా ఏదైనా సమస్య నిమిత్తం ఆయనను కలిసేందుకు వెళితే చిర్రుబుర్రు లాడుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. సివిల్ సప్లై కార్యాలయంలో కమిషనర్ పీఎగా పనిచేస్తున్న సదరు యువ అధికారి కార్యాలయానికి ఎవరు రావొద్దు వచ్చిన మా కమిషనర్ కలవరు అంటు వెనక్కు పంపిస్తున్నట్లు తెలుస్తోంది.ఇటు రైస్ మిల్లర్లు ప్రభుత్వనికి ఏదైనా నోటీస్ చేయాలంటే ముందుగా కమిషనర్ ను సంప్రదించాల్సి ఉంటుంది.అసోసియేషన్ తరుపున ఎవరైన అనుమతి తీసుకోని వెళ్లి కమిషనర్ ను కలిసేందుకు జంకుతున్నారట. వాస్తవానికి పౌర సరఫరాల లాంటి కీలక శాఖకు ప్రభుత్వం లో కీలక విభాగాల్లో పనిచెసిన అనుభవం ఉన్న ఐఏఎస్ అధికారులను నియమిస్తారు.కానీ ఇందుకు బిన్నంగా పోలీస్ శాఖ నుండి కేటాయించడం వల్ల సామాన్యులు నేరుగా వెళ్లి తమ సమస్యలు చెప్పుకొనేందుకు భయపడుతున్నారట. ఉమ్మడి రాష్ట్రంలో ఏంతో పెద్ద శాఖగా పేరొందిన సివిల్ సప్లై పై ఇప్పుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెడితే తమకు మరింత మేలు జరుగుతుంది అంటున్నారు జనం.

# సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలి.

**- రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
రిజర్వేషన్ల సాధన కోసం ఎవరూ బలిదానాలు చేసుకోవద్దని, పోరాటం ద్వారానే సాధించుకొందామని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ బీసీ సమాజానికి ముఖ్యంగా యువతకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆడినటువంటి నాటకంలో బీసీ బిడ్డ బలయ్యారని అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేసినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చి చివరకు రిజర్వేషన్లు లేకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన ప్రతి బీసీ సమాజంలో ఉందన్నారు.యువత ఆవేశానికి లోనై ఇప్పుడు రిజర్వేషన్లు సాధించకపోతే ఇంకెప్పుడు సాధించలేమనే నిరాశతో బలిదానాలకు కూడా వెనకాడడం లేదన్నారు.ఆత్మహత్యలు చేసుకోవడం బీసీ సమాజానికి చాలా నష్టమన్నారు. చనిపోయిన సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం ఇంటి స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లింగమ్ గౌడ్ కోరారు ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర నాయకులు గూడూరు భాస్కర్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బండి గారి భరత్ అన్నారు

# బతికుండి బరిగీసి హక్కులు సాధించుకుందాం.

**- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**



42% రిజర్వేషన్ సాధించాలంటే ఆత్మ హత్యలు పరిష్కారం కాదు. ప్రజల ఆత్మ హత్యల పేరుతో కొంత మంది నాయకులు ఎదిగే ప్రయత్నం చేస్తున్నారు అమర వీరుల పక్షాన నిలబడిట్ కోట్లాడే నాయకుడే కరువయ్యారు. తెలంగాణ ఉద్యమం లో బలిదానం చేసిన వారందరూ పేద కుటుంబాల వారే, ధనవంతులు కుటుంబాల నుండి కానీ రాజకీయ నేపథ్య కుటుంబం నుండి కానీ ఒక్కరు కూడా బలిదానం కాలేదు, తెలంగాణ వచ్చాక అమరుల, ఉద్యమ కారుల త్యాగాల పునాదుల మీద పేలాలు ఏరుకుంటూ ఎంతో మంది ప్రజా ప్రతినిధులుగా, నాయకులుగా, ధనవంతులుగా ప్రజా ధనాన్ని లూటీ చేస్తూ ఎదిగారు కానీ మన ఏలుబడిలో తెలంగాణ ప్రాంతం ఏ మాత్రం అభివృద్ధి చెందక పొగా కొంత మంది కుటుంబాలకి కుటుంబాలే అభివృద్ధి చెందినవి కానీ ఒక్క రంటే ఒక్క అమరవీరుల కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం ఒక్క ప్రభుత్వం కూడా దృష్టి పెట్టకపోవడం చూస్తున్నాం, వారిని ఏ ప్రభుత్వం ఆదుకుందామన్న ఆలోచన చేయడం లేదు, అమరవీరుల సెవాలమీద పేలాలు ఏరుకుంటూ ఇప్పటికీ అమరుల పేరు చెప్పుకుంటూ పదవులు ఆదుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు 1200 మంది బలిదానం అయితే ఎవరు లబ్ది పొందుతున్నారు చూస్తూనే ఉన్నాం కాబట్టి బీసీ ఉద్యమం లో కూడా నాయకులు లబ్దిపొందాలని చూస్తున్నారు ఒక్కరుకూడా ఆత్మహత్యాలు చేసుకునే ప్రయత్నం చేయవద్దు బతుకుండి బరిగీసి ప్రభుత్వాల మెడలు వంచుధాం బీసీ హక్కులను సాధించుకుందాం.

## ప్రతి ఒక్క రంగంలో కూడా మహిళలకు 33% ఉద్యోగాలు కల్పించాలి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
ఆదివారం రోజున బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మహిళా ప్రెస్ మీట్ లో కోట్ల పుష్పలత ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ 12 00 ఆత్మ బలిదానంతో తెచ్చుకున్న తెలంగాణ ఈరోజు ఎవరి చేతిలో పెట్టాము కామారెడ్డిలో డిక్లరేషన్ చేసిన విధంగా బీసీలకు పార్టీ టు పర్సంటే ఇవ్వకుండా మరి స్థానిక ఎలక్షన్లకు వెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు మలిదశ ఉద్యమంలో ఆన్ ది స్పాట్లో పోలీస్ కిష్టన్న తన రివార్లతో ఆత్మహత్య చేసుకుంటే మరి శ్రీకాంత్ ఆచారి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటే మరి తెలంగాణ తెచ్చుకున్న తర్వాత 42% కోసం తొలి అమరుడు శంకరాచారి పెట్రోల్ పోసుకొని ఆత్మబలిదానం చేశారు బీసీలు అందరూ ప్రాణ త్యాగాలు చేస్తూ ఉంటే రెడ్లందరూ రాజ్య పరిపాలన చేస్తూ ఉండాలా ఏ జనాభా తమాషా ప్రకారం 62 ఎమ్మెల్యేలయ్యారు రెడ్లు బీసీలు సర్పంచిగా నిలబడితే రెడ్లు మూత్రాలు తాగించే స్థితికి వెళ్లారు ఇదేనా ప్రజాస్వామ్య పరిపాలన రెండవ సీఎం అయినా ఎనుముల రేవంత్ రెడ్డి ఇప్పటికైనా 42% బీసీలకు ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా మీ యొక్క కర్తవ్యాన్ని నిర్వహించండి మీరు చేసినటువంటి వాగ్దానాలు అన్ని కూడా నెరవేర్చండి నిరుద్యోగులకు ఉద్యోగ భృతి మహిళలకు 2,500 కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం వీటితోపాటు ముదిరాజులకు మత్స్యకారులకు పెన్షన్ , ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్యకార బందు, రైతులకు రైతుబంధు ఎలా ఇస్తున్నారో మత్స్యకారులకు కూడా అలాగే గౌడ్ అన్నలకు ఎలాగైతే పెన్షన్ ఇస్తున్నారో ముదిరాజులకు కూడా అలాగే పెన్షన్ ఇవ్వాలి ప్రతి ఒక్క రంగంలో కూడా మహిళలకు 33% ఉద్యోగాలు కల్పించాలి శ్రీ చండి ముదిరాజ్ మచ్ కార సంఘం కోట్ల పుష్పలత ముదిరాజ్

# మార్పు దిశగా గుండాల.. రేవంత్ పాలన లాంటి గ్రామ పాలనకు కాంగ్రెస్ హామీ

**- ఒక్క అవకాశం ఇవ్వండి.. గ్రామం మారుస్తాం**

**- ఇంటింటి ప్రచారంతో దూసుకెళ్తున్న సర్పంచ్, వార్డు అభ్యర్థులు**

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దేవనబోయిన ఐలయ్య నాయకత్వంలో ప్రచారం జోరు**



**గుండాల, వెలుతురు డిసెంబర్ 07:**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేగం పుంజుకుంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల్లో విశ్వాసం పెంచుతుండగా, అదే విధానం గ్రామాల్లోకి తీసుకురావాలని గుండాల కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి దేవనబోయిన ఐలయ్య నాయకత్వంలో వార్డు మెంబర్లు ఓటర్లను కలుసుకుంటూ గ్రామాభివృద్ధి, న్యాయపాలన, పారదర్శక పాలనకు కాంగ్రెస్‌కే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన ఎలా ఉంటుందో సీఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్నారని, గ్రామ స్థాయిలో కూడా అదే పద్ధతి తీసుకురావడమే తమ లక్ష్యమని అభ్యర్థులు చెబుతున్నారు. "గతంలో చూసిన లాభం కోసం కాదు%ా% రాబోయే అభివృద్ధి కోసం ఓటు వేయండి. ప్రతి కుటుంబ అభివృద్ధి, యువతకు అవకాశాలు, రైతులకు తోడు, మహిళా భద్రత, వృద్ధులకు ఆదరణ ం ఇవే నా గ్రామ పాలనా లక్ష్యాలు" అని సర్పంచ్ అభ్యర్థి ఐలయ్య హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రచారానికి ప్రజలు మంచి స్వాగతం పలుకుతుండగా, కాంగ్రెస్ శ్రేణుల్లో నమ్మకం, ఉత్సాహం మరింత పెరిగింది.

# పార్లమెంటులో పాసైన మహిళ బిల్లులో బీసీ మహిళలకు జనాభా ప్రకారం సబ్-కోటా కల్పించాలి ఆర్. కృష్ణయ్య


**- తెలంగాణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా గంగాపురం పద్మ నియమక పత్రం అందించిన ఎంపీ కృష్ణయ్య, అరుణ్కుమార్**



**బషీర్ బాగ్ వెలుతురు 7 డిసెంబర్ :**
పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బీసీ మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని తెలంగాణ బీసీ జాక్ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి మహిళా సంఘాల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మహిళ బిల్లులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో లోక్ సభలో కూడా ఆమోదం పొందింది. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బీసీ మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. బీసీలంటే చిన్న చూపా? బీసీ సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మానం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ఆయన మండిపడ్డారు. ర్యాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం కూడా తోడవుతుందన్నారు. సినిమాలలో అసభ్యకర అంశాలు ముఖ్యంగా నగ్న, అర్ధనగ్న, సెక్స్ దృశ్యాలు పూర్తిగా నిషేధించాలని కోరారు. కొన్ని సీరియల్స్, సోషల్ మీడియాలు కూడా వ్యాపార దృక్పథంతో సెక్స్ ప్రేరేపించే దృశ్యాలు, మాటలు, డైలాగులను కొనసాగిస్తున్నారని వీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. అట్టడుగు స్థాయి ప్రేక్షకులకు ముఖ్యంగా యువత సినిమా ప్రభావంతో ఒంటరి మహిళలపై అత్యాచారాలకు పాల్పడే స్థాయికి దృశ్యాలు పురిగొల్పుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా గంగాపురం పద్మ ను నియమించారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు గవ్వల భరత్, నీలం వెంకటేష్, రాజకుమార్, జాతీయ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధ గౌడ్, దివ్య, దీపా, పద్మ, వసంతమ్మ, జ్యోతి, అపర్ణ, రాజకుమారి, లక్ష్మి సౌజన్య, ప్రియాంక స్వప్న, లక్ష్మి యాదవ్, పుష్ప లతా, రాజేశ్వరి, మాధవి తదితరులు మహిళలు పాల్గొని ప్రసంగించారు.

# "సిమా - 2025" అవార్డు అందుకున్న పి.అంజయ్య





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
సౌత్ ఇండియా మీడియా అసోసియేషన్ (SIMA) 6వ తేదీ శనివారం రాత్రి బెంగళూరు మాల్ ఆఫ్ ఆసియాలో నిర్వహించిన SIMA అవార్డుల కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి.అంజయ్య సోషల్ ఫిలాంత్రోపిస్ట్ – SIMA 2025 అవార్డును అందుకున్నారు దక్షిణాది రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగు సినీ నటులు రాజేంద్రప్రసాద్, అలీ, కర్ణాటక రాష్ట్ర ప్రముఖుల చేతులమీదుగా అంజయ్య అవార్డు అందుకున్నారు.



*"సిమా – 2025" అవార్డు అందుకున్న పాపకంటి. అంజయ్య సార్ అభినందనలు తెలిపిన విద్యుత్ ఉద్యోగుల నాయకులు. వెంకట్ ,జానయ్య చుక్క..గిరి , బోయ. మల్లేష్ ,బొజ్జ. మహేష్ ఉద్యోగాల నాయకులు తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యాన్ని అభినందనీయం*

# బీఆర్ఎస్ ఇంటి - ఇంటి ప్రచారం





**గుండాల, వెలుతురు డిసెంబర్ 07:**
గుండాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు ఇంటి%–%ఇంటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆరోగ్య సేవలు, గ్రామాల అభివృద్ధి వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితంలో మార్పు తెచ్చాయని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి కొనసాగాలంటే సర్పంచ్ అభ్యర్థి యండి ఖలీల్ ను గెలిపించాలని కోరారు. వార్డ్ మెంబర్లు అభ్యర్థులు మాట్లాడుతూ వార్డ్‌లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత వంటి పౌర అవసరాల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వెంకపల్లి గ్రామంలో జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుమ్మల సరిత నర్సింహగౌడ్ ప్రచారం

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వెంకపల్లి గ్రామాన్ని మరోచోట ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాను**

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుమ్మల సరిత నరసింహ గౌడ్**



**మర్రిగూడ వెలుతురు డిసెంబర్ 7:**
మర్రిగూడ మండలం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా వెంకపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుమ్మల సరిత నరసింహ గౌడ్ ప్రచారం జోరందుకుంది ఎన్నికల ప్రచారానికి రెండు రోజుల సమయమే ఉండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో పెద్ద ఎత్తున గ్రామంలోని వీధులన్నీ తిరుగుతూ ప్రతి గడపగడపకు వెళ్లి డిసెంబర్ 11వ తేదీ రోజు జరిగే పోలింగ్ నాడు నా గుర్తు కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను సర్పంచిగా గెలిపించాలని ప్రతి ఓటర్ ను కలిసి ప్రచారం చేశారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సరిత నర్సింహా గౌడ్ మాట్లాడుతూ వెంకపల్లిగ్రామం శివన్నగూడ చర్లగూడెం ప్రాజెక్ట్ లో గ్రామం ముప్పుకు గురి అవుతున్న విషయం ప్రజలకు అందరికీ తెలిసిన విషయమే ప్రాజెక్ట్ పనులు పూర్తి అ యితే వెంకపల్లి గ్రామ ప్రజలు ఊరు వదిలి వెళ్ళిపోవలసిన వస్తుంది అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వెంకపల్లి గ్రామాన్ని మరోచోట స్థలంకేటా యించి ఇల్లు నిర్మిస్తాం అనిచెప్పి ఇ ప్పటి వరకు కనీసం ఏఒక్కరికి కూడా ఇంటి స్థలం కేటాయించ లేదన్నారు ఇప్పటికే గ్రామంలోని చాలామంది ప్రజలు వేరే చోటికి వలస వెళ్లారన్నా రు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం ఉంది వెంకపల్లి గ్రామసర్పంచిగా నన్ను ఆదరించి గెలిపిస్తే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి వెంకపల్లి గ్రామాన్ని మరోచోట నిర్మించడానికి కృషి చేస్తాను మన గ్రామ ప్రజలకు న్యాయం చేస్తాను అని అన్నారు వెంకపల్లి గ్రామాన్ని మొత్తాన్ని తరలించేంతవరకు గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాను ప్రజలకు ఒక సేవ కురాలిగా పనిచేస్తాను అని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నా రు

*వెంకపల్లి గ్రామంలో వీధులన్నీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుమ్మల హరిత నరసింహ గౌడ్*



# కోడ్ కూసినా.. శిలాఫలకాలు తెరిచే!

**- కోడ్ ఔట్...శిలాఫలకాలు ఇన్?**

**- అధికారులే కళ్లుమూస్తే నియమాలు ఎవరు పాటిస్తారు?**



**గుండాల, వెలుతురు డిసెంబర్ 07:**
గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ కట్టుదిట్టంగా అమల్లో ఉన్నా కూడా సీతారాంపురం గ్రామ పంచాయతీలో శిలాఫలకాలు మాత్రం మూసే లేవు! అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల్లో అసహనం వ్యక్తమవుతుంది. ఈ అంశంపై ఎంపీడీవో చండీరాణి వివరణ కోరగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు.


# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేశా చూపిస్తా.

**- కిష్టాపురం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బోయ లింగస్వామి**



**మునుగోడు డిసెంబర్ 07 వెలుతురు:**
గ్రామ అభివృద్ధి కోసం,ప్రతి ఇంటి అవసరం కోసం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం, ముందుకు వచ్చాను అని కిష్టాపురం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బోయ లింగస్వామి అన్నారు. రాజకీయ స్వార్థం కోసం కాదని గ్రామ సేవ కోసం ఈ ఎన్నికల బారిలో దిగానని తెలిపారు. తన కొంత కాలంగా నేను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అందుకు ఆశీర్వదించండి, అని తన కత్తెర గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళల, యువతకు ఉ పాధి అవకాశాలు మౌలిక వసతులు పై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గత 10 సంవత్సరాలు గా ప్రజా సేవా చేస్తూ, ఏ రాజకీయం పార్టీ సపోర్ట్ లేకుండా స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్నాను అని తెలిపారు

## కక్కిరేణి గ్రామపంచాయతీ రంగమ్మగూడెం పదవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగాల అవినాష్ ఏకగ్రీవం



**రామన్నపేట వెలుతురు డిసెంబర్ 07:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ రంగమ్మగూడెం గ్రామ 10.వ వార్డ్ సభ్యుడిగా వంగాల అవినాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పాటు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కు సత్సంబంధాలు ఉండటంతో అక్కడి ప్రజలు ఎలాంటి పోటీ లేకుండా అవినాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజలందరికీ అవినాష్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంతోపాటు అభివృద్ధి వైపు పయనించేలా తన వంతు కృషి చేస్తానని వంగాల అవినాష్ తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న 7వ వార్డు అభ్యర్థి దుబ్బ రవి కుమార్




**నార్కట్పల్లి డిసెంబర్ 7 ( వెలుతురు):**
నార్కట్ పల్లి మండలం లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా 7వ వార్డ్ అభ్యర్థిగా దుబ్బ రవికుమార్ బరిలో నిలబడ్డారు. వార్డు ప్రజలందరూ కలిసి గ్యాస్ పొయ్యి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించమని ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వార్డులో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని,వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరికి ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలాగా మా కుటుంబ సభ్యులు లాగా కాపాడుకుంటామని,అన్నారు. అలాగే తనను వార్డు సభ్యులుగా గెలిపిస్తే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నన్ను గెలిపించుకొని ఆశీర్వదించడానికి వార్డు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. వార్డ్ ప్రజల ఆశీర్వాదంతోనే వార్డు నెంబర్ బరిలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు యువకుల ముందుండి గెలిపించి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వార్డ్ అభివృద్ధి కోసం ప్రజలకు నచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాను అని అన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక .




**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 07:**
కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలగందుల, బద్దిపల్లి, కమాన్ పూర్ గ్రామల నాయి బ్రాహ్మణ శ్రీ వెంకటేశ్వర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గఎన్నికలు ఆదివారం రోజున జరిగాయి. ఇట్టి ఎన్నికల్లోగౌరవ అధ్యక్షులుగా గడ్డం ధనస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ అధ్యక్షులుగా బోనకుర్తి నాగరాజు , ఉపాధ్యక్షులు అవుదుర్తి రమేష్.,జనరల్ సెక్రెటరీ సారంపల్లి శ్రీకాంత్.,గౌరవ సలహాదారులు గడ్డం రామచందర్. కార్యవర్గ సభ్యులు గాలి పెల్లి శివకుమార్.,బోనకుర్తి ఆంజనేయులు.,సింగిరాల రాజేంద్రప్రసాద్.,బోనకుర్తి బలరాం. బోనకుర్తి అనిల్.,సంఘ సభ్యులు – గడ్డం శ్రీహరి.,గడ్డం సిద్ధి రామేశ్వర్ . గడ్డం రాంప్రసాద్.,బోనకుర్తి శివ. బోనకుర్తి మహేష్ ,బోనకుర్తి బాబు. గడ్డం సాయి మణికాంత్. గడ్డం సృజన్. గడ్డం సాహిత్. గాలి పెల్లి గణేష్. గడ్డం సాయికృష్ణ. అవదుర్తి వివేక్. సింగిరాల వేణు లు ఎన్నికయ్యారు.

# ఉప్పల లింగస్వామి విజయ లక్ష్మి గెలిపిస్తాం

**- 95-96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు**



**నారాయణపురం వెలుతురు డిసెంబర్ 07:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ నిర్వహించిన 95 96 పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అజహార్ అధ్యక్షుడు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉప్పర లింగస్వామి విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితం నుండి సర్పంచి అభ్యర్థిగా గెలిపించాలని మనస్ఫూర్తిగా వచ్చిన తోటి విద్యార్థులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అట్టడుగు వర్గాల నుండి వచ్చిన నేను ఈరోజు సర్పంచ్ అభ్యర్థిగా నిలవడం మీ యొక్క కృషి పరమే అని తెలియజేశారు నా యొక్క విజయానికి సాయ సహకారాలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో భాస్కర్ పెద్దగోని రమేష్ డాక్టర్ వెంకటేశం పెద్దగోని వెంకటేష్ పాక సత్యం శ్రీనివాస్ రెడ్డి మల్లేష్ బాలరాజు .శ్రీనివాస్ ఇరుకుల్ల మధు రేవనపల్లి యాదగిరి డాక్టర్ ఆర్.బి రాములు శ్రీనివాస్ కట్ట యాదగిరి మహమ్మద్ జహంగీర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం..

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చీమల రాజు యాదవ్**

**- నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం..**

**- సర్పంచ్ అభ్యర్థి చీమల రాజు**



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 7:**
ఇప్పర్తి గ్రామంలో ప్రజలకు తమ ప్రాణం ఉన్నంతవరకు సేవ చేస్తూనే ఉంటారని. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చీమల రాజు యాదవ్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల పేద ప్రజలకు ప్రధాన లక్ష్యం సేవ చేయడమేనని అన్నారు. తనను ప్రజలందరూ గెలిపిస్తే. ఈ ప్రాంత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ .పేద ప్రజల అభ్యున్నత కు నిరంతరం చేస్తున్న పార్టీకే పట్టం కట్టాలని ఆయన కోరారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ మంచి ఆలోచన చేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# వైభవంగా యాదగిరి క్షేత్రం లో వైకుంఠ ఏకాదశి ఉత్సవ ఏర్పాట్లు..

**- ఈవో వెంకట్రావు ఐఏఎస్**




**యాదగిరిగుట్ట వెలుతురు డిసెంబర్ 07:**
ఆదివారం రోజున దేవస్థాన ప్రధాన కార్యాలయం నందు తేదీ 30 12 2025 వైకుంఠ ఏకాదశి మహోత్సవం పురస్కరించుకొని ఏర్పాట్ల నిమిత్తము దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ వెంకట్రావుగారు ప్రధాన అర్చకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దేవస్థాన అధికారులు,భద్రతా సిబ్బందిచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లు అత్యంత వైభవంగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేసి ఉన్నారు ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఉదయం మొదలుకొని మధ్యాహ్నము 12 వరకు మాత్రమే ఉండెడిది. సామాన్య భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలిగేలా ఈ సంవత్సరం ప్రత్యేకముగా ఉదయం నుండి రాత్రి వరకు భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారము గుండా శ్రీ స్వామివారిని దర్శించుకొనుటకు అవకాశం కల్పించి తగు ఏర్పాట్లు గావించవలసినదిగా సంబంధిత అధికారులకు కార్యనిర్వహణ అధికారి గారు ఆదేశములు జారీ చేసియున్నారు. ప్రస్తుత అర్చక సిబ్బందితోపాటు అదనముగా వైకుంఠ ఏకాదశి రోజు పారాయణ దారులు, అధ్యాపక స్వాముల చే విశేష సేవారాధన అలంకార స్వాములచే శోభాయమా నముగా శ్రీ స్వామి సేవ అలంకరణ గావించుటకు నిర్ణయింపబడినది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ స్వామివారి ఆలయము మరియు ఉత్తర ద్వారము పూల అలంకరణతో, మామిడి తోరణములతో అత్యంత సుందరముగా అలంకరించుటకు నిర్ణయించబడినది. ఉత్తర ద్వార దర్శనము చేసుకొను భక్తులకు, దాతలకు, ప్రముఖులకు ప్రత్యేకముగా ఉత్తర ద్వారం ముందు మాడవీధుల యందు సెక్టార్స్ ఏర్పాటు చేయుటకు ఇంజనీర్ అధికారులను కార్యనిర్వహణ అధికారి గారు ఆదేశించి ఉన్నారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముందు రోజులలో ఆలయమంతా ఆలయ శుద్ధి కార్యక్రమము నిర్వహించుటకు ఆదేశించి ఉన్నారు ఆలయ గోపురములను దేదీప్యమానముగా వెలుగొందే విధంగా విద్యుత్ ఏర్పాట్లు గావించవలసినదిగా ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించి ఉన్నారు. భక్తుల రద్దీ అధిక సంఖ్యలో ఉండే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ కనుగుణముగా ట్రాఫిక్ రెగ్యులేట్ మరియు భద్రతాపరమైన ఏర్పాట్లు గావించుటకు సిఎస్ఓ %ంజూట% వారిని తగు ఏర్పాట్లు గావించవలసినదిగా ఆదేశించి ఉన్నారు. శ్రీ స్వామివారి దర్శనానంతరం భక్తులందరికీ విశేషముగా పొంగలి ప్రసాదం అందజేయుటకు నిర్ణయించి ఉన్నారు. భక్తుల రద్దీ కనుగుణముగా త్వరితగతిన దర్శనములు కల్పించుటకు క్యూలైన్స్ నిర్వహణ గాను సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించుటకు తెలియజేసి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ఏకాదశి రోజున సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ గావించుటకు నిర్ణయింపబడినది.

# ప్రతి పేదవాడికి నిరంతరం అందుబాటులో ఉంటా..

**- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్**



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 7:**
గ్రామంలో ఉన్న ప్రతి పేదవానికి అందుబాటులో ఉండి. నిరంతరం సేవ చేస్తూనే ఉంటానని .నాలాంటి ఉద్యమకారుడికి ప్రజలందరూ ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని చీకటిమామిడి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్ కోరారు ఆదివారం చీకటి మామిడి గ్రామంలో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా జలంధర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉండే సమస్యల పట్ల నాకు పూర్తి అవగాహన ఉందని. ప్రజలకు ఏ పదం వచ్చిన ముందుండి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలందరి నాపై ఆశీస్సులు ఉన్నాయని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల కోసం నిరంతరం సేవ చేసేందుకు ముందు ఉంటానని అన్నారు. ప్రజలకు ఏ పద వచ్చిన కంటికి రెప్పల కాపాడుకుంటానని అన్నారు. ప్రజలందరూ తనను గెలిపిస్తే . యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతుగా ముందుంటానని తెలిపారు. ముఖ్యంగా యువకులు నా గెలుపుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు

## ఓపెన్ జిమ్ లను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**పఠాన్ చెరువు వెలుతురు డిసెంబర్ 07:**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం, కృషి డిఫెన్స్ కాలనీ, సింఫనీ కాలనీలలో 66 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . ప్రజలకు శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసం కోసం ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. నూతన కాలనీలలోనూ ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

# బీజేపీ మహిళా నేతపై కాంగ్రెస్ గుండాల దాడి.

**- సర్పంచ్ నామినేషన్ ఉపసంహరణ విషయంలో ఘర్షణ.**

**- నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలంటూ వేధింపులు.**

**- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీజేపీ జిల్లా కార్యదర్శి తమ్మెర రజిని రెడ్డి.**




**వెలుతురు తిరుమలాయపాలెం/ఖమ్మం, డిసెంబర్ 07:**
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామంలో శనివారం సాయంత్రం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. బీజేపీ జిల్లా కార్యదర్శి, స్థానిక సర్పంచ్ అభ్యర్థిని తమ్మెర రజిని రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. బాధితురాలు తమ్మెర రజిని రెడ్డి తిరుమలాయపాలెం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పాతర్లపాడు గ్రామానికి చెందిన రజిని రెడ్డి సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తున్న క్రమంలో, శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆమె జీ.పీ (గ్రామ పంచాయతీ) సెంటర్ వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్నబత్తుల లింగయ్య, అన్నబత్తుల మహేష్ తదితరులు ఆమెను అడ్డుకుని, నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలంటూ ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు తనను అసభ్య పదజాలంతో దూషించారని, ఎందుకు బూతులు తిడుతున్నారని ప్రశ్నించినందుకు తనపై భౌతిక దాడికి దిగారని రజిని రెడ్డి వాపోయారు. తన భుజంపై కొట్టడమే కాకుండా, అడ్డువచ్చిన తన తమ్ముడిపై కూడా దాడి చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు మహిళ అని కూడా చూడకుండా ఇలాంటి దాడులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకులు మండిపడ్డారు. తనపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని కోరుతూ తమ్మెర రజిని రెడ్డి స్థానిక ఎస్సైకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**- సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన**

**గుండాల, వెలుతురు డిసెంబర్ 07 :**
గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, న్యాయంగా నిర్వహించేందుకు ప్రతి అధికారిని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ ప్రాజెక్టు అధికారి, స్థానిక ఎన్నికల ప్రత్యేక అధికారి సుర సూచించారు. గుండాల ప్రభుత్వ పాఠశాలలో స్టేజ్ – 2 ఎంపికైన పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడారు. పోలింగ్ విధుల్లో చిన్న తప్పిదం కూడా ఎన్నికలపై ప్రభావం చూపుతుందని, అందువల్ల ప్రతి అధికారి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో సిబ్బంది పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏం. చండీరాణి, మండల పంచాయతీ అధికారి సలీం, కార్యాలయ పర్యవేక్షకుడు డి. మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, ఎన్నికల అధికారులు జే. రాజు, ఈ. నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్ లో క్రిస్మస్ స్టార్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్



**అమీన్పూర్ వెలుతురు డిసెంబర్ 07:**
అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ స్టార్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క క్రిస్మస్ క్రిస్మస్టార్ ఓపెనింగ్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నా చేతుల మీదుగా ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరమని ఇదే విధంగా అందరూ ఐక్యమత్వంతో కలిసి ఉండాలని ఆయన కోరారు. క్రిస్టమస్ స్టార్ నిర్వాహకులు మాజీ మున్సిపల్ నరసింహ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో క్రిస్మస్ సోదరులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కానుకుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాట సుధాశ్రీనివాస్ గౌడ్

**- సర్పంచ్ అభ్యర్థి పెంటారెడ్డిని గెలిపించండి : కాట సుధా**




**కానుకుంట వెలుతురు డిసెంబర్ 07:**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇప్ప పెంటారెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసి వారి అమూల్యమైన ఓటును ఉంగరం ?? గుర్తుపై వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్.

## రిపోర్టర్ ప్రతాప్‌ను పరామర్శించిన మహాలింగస్వామి బాల్కి అప్ప



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 07 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడి చికిత్స పొందిన జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ప్రతాప్‌ని ఆదివారం బాల్కి మహాలింగస్వామి పరామర్శించారు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రతాప్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహాలింగస్వామి మాట్లాడుతూ, మహాత్మా బసవేశ్వరుని ఆశీస్సులతో ప్రతాప్ త్వరగా కోలుకొని సాధారణ జీవితానికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. పరామర్శ కార్యక్రమంలో గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

# శేఖపూర్ నాయకుల బిఆర్ఎస్ చేరిక

**- చెస్మద్దీన్ సహా పలువురికి గులాబీ కండువాలతో ఆహ్వానం...**





**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 07:**
జహీరాబాద్ మండలం శేఖపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు చెస్మద్దీన్, MIM పార్టీకి చెందిన పలువురు నాయకులు తమ అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ల సమక్షంలో కొత్తగా చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, %ణ=ఖజజ% సభ్యులు షేక్ ఫరీద్, పార్టీ అధ్యక్షుడు అజీమ్ ఉద్దీన్, మాజీ సర్పంచ్‌లు చిన్న రెడ్డి, జహెూరుద్దీన్, విజయేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మహబూబ్ ఖాన్, మొయినుద్దీన్, కలీముద్దీన్, మక్సూద్, సాదిక్, అహ్మద్, సైఫ్, షాబుద్దీన్, షోకత్, ఖలీద్ అలీ, హాజీ పాషా, సుఫియాన్, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు. ఈ చేరికలతో శేఖపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ బలం మరింతగా పెరిగినట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు.

# మైనార్టీలు - దళితుల ఓటు బ్యాంక్‌పై రాజకీయ దాడులు

**- దేశవ్యాప్తంగా ఉద్యమం తప్పదు...**

**- దేశంలో లోక్తంత్రాన్ని కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ పోరాటం...**

**- రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ మసూద్**





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
కర్ణాటక రాష్ట్రంలోని బసవకళ్యాణ్లో జరగనున్న సోఫీ సంత్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనే తరుణంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ గుండా ప్రయాణిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తరప్రదేశ్ లోని సహారాన్పూర్ పార్లమెంట్ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త వాజీద్ హఖాని ఏర్పాటు చేసిన తేనెటీ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో జరుగుతున్న ఎన్నికల విధానంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఇమ్రాన్ మసూద్ మాట్లాడుతూ, %ూ=×% మద్యమం కారణంగా దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతోందనే అనుమానాలు బలపడుతున్నాయి అని పేర్కొన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నడుస్తోందని, ముఖ్యంగా మైనార్టీల మరియు దళితుల ఓటు బ్యాంక్‌ను కట్ చేయాలనే రాజకీయ ప్రయత్నాలు కనిపిస్తున్నాయి అని విమర్శించారు. దేశంలో లోక్తంత్రాన్ని కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేసిన ఆయన, పార్టీ బలోపేతం కోసం రాష్ట్రాల్లో, మండలాల్లో కార్యకర్తలను ఏకం చేస్తూ పార్టీని ఇంకా పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో గెలుపు – ఓటములు సహజం. కానీ ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధతను పాటించాలి. ప్రస్తుతం EC ఒక పార్టీ పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు.. సోషల్ వర్కర్ నూర్ మహమ్మద్, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల మండలంలో జోరుగా ప్రచారం..

**- ఓటర్ల మద్దతుకై ప్రతి ఓటరిని చేరుకుంటున్న అభ్యర్థులు**

**చేవెళ్ల,డిసెంబర్ 07 ( వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చేవెళ్ల మండలవ్యాప్తంగా ప్రచారం ఉధృతంగా సాగుతోంది. తంగేడు పల్లి, మడికట్టు గ్రామాల్లో అభ్యర్థి ఎలుగేటి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలనుద్దేశించి 'గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాను.. ఒక్క అవకాశం ఇవ్వండి' అంటూ ఓట్లను అభ్యర్థించారు. మండలంలోని మొత్తం 25 గ్రామ పంచాయతీలలో రెండు ఇప్పటికే ఏకగ్రీవం కాగా, మిగతా గ్రామాల్లో అభ్యర్థులు తమ స్వంత మేనిఫెస్టోలు రూపొందించుకుని ప్రజల ముందుకు వస్తున్నారు. విజయం సాధిస్తే గ్రామానికి చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించి మద్దతు కోరుతున్నారు. పోలింగ్‌కు సమయం దగ్గరపడడంతో గ్రామాల్లో ప్రచారం మరింత జోరుగా మారింది. అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో ప్రచార రీతిలో మరింత చురుకుదనం కనిపిస్తోంది. వారాంతం కావడంతో ఊరు విడిచి నగరాల్లో ఉన్న ఓటర్లను కూడా ప్రత్యేకంగా కలుసుకుని తమవైపు మళ్లించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులతో కలిసి ఇంటింటికీ తిరుగుతుండగా, మరికొందరు తమ కుటుంబ సభ్యులతో పాటు ప్రచారం చేస్తున్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ మంది ఓటర్లను చేరుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రతి ఇంటిని సందర్శిస్తూ అభ్యర్థులు మద్దతు కోరుతున్నారు.

# బసవరాజు శిల్పకళలకు జాతీయ గుర్తింపు

**- జిల్లా కళాకారుడికి అరుదైన గౌరవం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



అమ్మ వడిలో భూమాత







**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 07:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రానికి చెందిన హెూతి బసవరాజు చెక్కిన అందమైన రాతి శిల్పాలకు ప్రాణం పోసినట్లుగా చెక్కిన ఈ శిల్పాలకు జాతీయ గుర్తింపు లభించింది. బసవరాజుకు చిన్నతనం నుంచి శిల్పకళలపై మక్కువ ఉండటంతో ఆయన ఆ కళల వైపే పరుగులు తీశాడు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే ం సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ గ్రామానికి చెందిన బసవరాజు 19 జూన్ 1979లో జన్మించారు. బసవరాజు తండ్రి అడిగప్ప టీచర్ వృత్తిలో కొనసాగుతుండగా, ఆయన శిల్పకళపై దృష్టి సారించారు. తండ్రి ప్రోత్సాహంతో, తల్లి ఆప్యాయతతో చదువు ముందుకు సాగిస్తూనే శిల్పకళపై ప్రేమ పెంపొందించుకున్నారు. తండ్రి ప్రోత్సాహంతో శిల్పకళలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రాజు చెక్కిన రాతి శిల్పాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బసవరాజు చెక్కిన శిల్పాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో 98వ జాతీయ ఆర్ట్స్ దినోత్సవానికి ఆహ్వానం అందింది. శిల్పకళలు చెక్కడంలో నైపుణ్యత సాధించిన బసవరాజుకు డాక్టరేట్ బిరుదు కూడా లభించింది. డాక్టర్ బసవరాజు చెక్కిన శిల్పాలలో విధి శిల్పాలు, సామాజిక సందేశాలతో పాటు ప్రకృతి పరిరక్షణ, చెట్ల పెంపకం, పశు – పక్షాదుల రక్షణ, కాలుష్య నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ఈ శిల్పాలు చెబుతుంటాయి. ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ నిర్వహించే సొసైటీ భవనంలో ఈ నెల 9న సాయంత్రం ఐదు గంటలకు సుష్మా కపూర్ ఆర్ట్స్ అడవైజర్ మరియు కన్సర్వేషన్ అధికారి చేత ప్రదర్శన ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శనలో శిల్పి డాక్టర్ బసవరాజు రూపొందించిన రెండు కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలనున్నాయి ం అమ్మ ఒడిలో భూమాత, భారతీయ సంస్కృతిలో మానవులు%–%జంతువులు%–%జలాల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిపాదించేలా రూపొందించిన ఈ శిల్పాలు జాతీయ స్థాయిలో గుర్తింపును తెస్తాయని డాక్టర్ బసవరాజు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సూర్య 47 కొత్త సినిమా ప్రారంభం..... హీరోయిన్ గా నజ్రియా నజీమ్!



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 7 :**
తమిళ్ హీరో సూర్య వరుస సినిమాలలో లైన్లో పెడుతున్నారు RJ బాలాజీ దర్శకత్వం లో 'కరుప్పు' అనే యాక్షన్ డ్రామా లో నటిస్తున్నారు. అలానే టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ తో సూర్య 46 వర్కింగ్ టైటిల్ తో ఓ చిత్రాన్ని పట్టే లెక్కించారు. ఇవి రెండు సెట్స్ మీద ఉండగానే తాజాగా మరో కొత్త చిత్రానికి సూర్య శ్రీకారం చుట్టారు. ఈ కొత్త చిత్రానికి జిత్తు మాధవన్ తెరకెక్కుతుందని ఇందులో సూర్య సరసన హీరోయిన్ గా కనిపించినదని చెప్పుకున్నారు. ఈ సినిమాలో మరో యువ హీరో నస్లె న్ గఫూర్ కూడా నటించినట్లు టాక్ వచ్చింది. సూర్య 47 అనే వర్కింగ్ టైటిల్ తో సూర్య కొత్త చిత్రాన్ని పూజా కార్యక్రమాల తో లాంఛనంగా ప్రారంభించారు. చెన్నైలో గ్రాండ్ గా మూవీ ఓపెనింగ్ సూర్య, నజ్రియా, నస్లె న్ పాటుగా దర్శక నిర్మాతలు సంగీత దర్శకుడు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఫోటోలను చిత్రబృందం సోషల్ మీడియాలో పంచుకుంది. సూర్య 47 పవర్ ఫుల్ పోలీస్ స్టోరీ తో రూపొందే యాక్షన్ ఎంటర్టైనర్ అనే టాక్ ఉంది. ఈ సినిమాకి మలయాళం మ్యూజిక్ డైరెక్టర్ సుశీన్ శ్యామ్ సంగీతం సమకూరుస్తున్నారు. వినీత్ సినిమాటోగ్రఫీ నీ నిర్వహిస్తారు.

# త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

**- విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు**

**- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ**

**- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

**- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు**



**అమరావతి డిసెంబర్ 07 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు. విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

**- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం**

**- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్**

**- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు**



**అమరావతి డిసెంబర్ 07 వెలుతురు :**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.